లీగు సు వైస్రాయి నిర్లక్ష్యం చేస్తాడా ?
—2-వ పేజీ

భారత ఆహారస్థితి
—4-వ పేజీ

ఆంధ్రపత్రిక.

స్కూల్‌ఫైనలు పలితాలు: సప్లిమెంటరీ లిస్టు అవసరం
—4-వ పేజీ

ఏలూరుసంఘటన వివరాలు
—3-వ పేజీ

316274

The Andhra Patrika, Madras. | Regd No 1118. | Vol 32. | TUESDAY. 10th July, 1945. | No. 84 | వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

బర్లిన్ ఆక్రమణ విషయమై మిత్రరాజ్యాలలో పొరుపులు

బ్రిటిష్ సైనికపాలన సాగకుండా రష్యన్లఆటంకం

తినతిండీ, నిలవనీడాలేని బర్లిన్‌ప్రజల దురవస్థ

బర్లిన్, జులై 8 బ్రిటిష్‌వారు ఆక్రమించిన వాయవ్య ప్రాంతంలో ఆహార సరుసాయాల బాధ్యత బ్రిటిష్‌వారేపైన వేసుకొనవలసి రష్యన్లు అనవసరంగా బర్లిన్‌లో ఇంకా బ్రిటిష్‌సైనిక పాలన అమలు జరగనేరదని బ్రిటిష్ అధికార వర్గంవారు ప్రకటించినట్లు రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాశారు.

ఇట్లా ఉండగా బర్లిన్ పరిపాలన యావత్తూ రష్యన్ల చేతుల్లోనే ఉంది.

గురువారం మధ్యాహ్నం బ్రిటన్, అమెరికాలు తాము ఆక్రమించుకొనే ప్రాంతాలలో సైనికపాలన అమలుచేయవలసింది ఇవ్వని ఆరోపిస్తూ సోవియట్ సర్వసేనాధిపతి మార్షల్ ఝుకోవ్ బ్రిటన్ అమెరికాల ప్రాంతాలలో కూడా పరిపాలన సాగిస్తుంటవలసిందని రష్యన్ సైనిక పరిపాలకులకు ఉత్తరువు చేశాడు

ఆ తర్వాత, మార్షల్ ఝుకోవ్, రాబర్ట్ మర్ఫీ, లెఫ్టినెంట్ జనరల్ సర్ కోట్నీ స్మిత్, జనరల్ లైస్ మొదలైన సేనానులు ఒకసారి సమావేశమైనారు

ఈ విషయంలోగానీ, ఆక్రమిత జర్మనీలో ఉత్పత్తి అయే పదార్థాలను వివిధ ప్రాంతాలవారు మార్పుకు పద్ధతిని ఉపయోగించుకోవాలని పరిమిత మిత్రరాజ్యాల ప్రతినిధులు చేసిన సూచన విషయంలో గానీ సమాధానం కుదరలేదని తెలిసింది

ఈ సమస్యలు పరిష్కారమైతే గాని తాము సైనిక పరిపాలన సాగించ లేమని, వీటిని కంట్రోల్ కమిషనో, అంతకంటే ఉన్నతాధికారులో పరిష్కరించాలని బ్రిటిష్ ప్రాంత సైనిక పరిపాలనాధికారి బ్రిగేడియర్ జనరల్ హిండే అన్నాడు

ఈ చిక్కులు తీరని పక్షంలో మిత్రరాజ్యాలవారు బర్లిన్ సువదిలిపెట్టి పోతారా అని అడగ్గా అమెరికా, బ్రిటన్ అధికారులు అక్కడి ఊరి వాలవంతంలో సంగ్రహం లేదనీ, అంతా యీలుమర్యాల పరిష్కారంమీద ఆధారపడుతుందనీ అన్నారు అన్నాడు

నాయకత్రయసమావేశంలో ఈవిషయమై చర్చ

ఈసమస్య చాలా చిక్కయినది కనుక జర్మనీ భవిష్యత్తు విషయంలో ఇది చాలా ప్రధానమైనది గనుక నూ నాయకత్రయం బర్లిన్‌లో సమావేశమైనప్పుడు ముందు విషయమై చర్చ జరగవచ్చు బ్రిటన్, అమెరికాల ఆక్రమణలోని మిగతా నగరాలలో సైనికపాలన అమలు చేసినట్లుగా బర్లిన్‌లో అమలుచేయడానికి వీలులేదని, ప్రస్తుతం ఆరోపణలున్నాయి ప్రత్యేక సర్వాధికారం రూపుతాల్చడానికి చాలాకాలం పడుతుందని అధికారులు గట్టిగా చెపుతున్నారు

రష్యన్ల ప్రచారం

రష్యన్లుప్రచారంబాగాసాగిస్తున్నారు తాము ఆక్రమించుకొన్న జర్మనీకి సంబంధించిన వార్తలనూ, సోపాలనూ మిగతా ప్రాంతాలలో ప్రచారంచేసే నిమిత్తం అధికార జర్మన్ వార్తాసంస్థ నొకదానిని ప్రారంభించబోతున్నారు 'ఫ్రీడమ్ డిమోక్రాట్' అనే పేరుతో ఇంకో ఉదయపు పత్రికనూ, మరి రెండు సాయంకాలపు పత్రికలనూ, వినోద పత్రికలనూ, బొమ్మల వారపత్రికనొకటి త్వరలో ప్రారంభిస్తారు.

మూడవరైష్ (హిట్లర్‌పాలన) పడిపోయిన తర్వాత ఎన్నడూ జరగనట్టి మరుమ్యూనిటీ ఇస్తుకు ఒక్కసారిగా జరుపుకోంది పోలీయట్లు చెప్పుచేతలలో ఉండి పనిచేస్తున్న పోలీసులు హిట్లర్ నాటి రాజకీయ, సాంఘిక, కార్మిక వ్యవస్థలకు చెందినవారిని వేలకొలదిమందిని అరెస్టు చేస్తున్నారు

ముస్లింలీగ్ అధ్యక్షులు జిన్నాగారివైఖరి మార్పు

కాంగ్రెస్‌కూ, లీగ్‌కూ చెందని ముస్లింకుఒకస్థానంఇవ్వడానికి ఒప్పుదల

జనాబ్ జిన్నా

సిమ్లావర్గాల అభిప్రాయం

నేడోరేపో ఆజాద్, గాంధిజీలతో రాజప్రతినిధి సంప్రతింపవచ్చు

సిమ్లా, జూలై 9: ఇటు కాంగ్రెస్‌తోగాని, అటు ముస్లిం లీగుతోగాని సంబంధంలేని ఒక మహమ్మదీయునికి వైస్రాయి కొత్త కార్యవర్గంలో స్థానం ఇవ్వడానికి జనాబ్ జిన్నా అంగీకరించవచ్చునని తెలుస్తున్నది. ఉదాహరణకు పంజాబు యూనియనిస్టుపార్టీకి చెందిన ముస్లిమును కొత్తకార్యవర్గములో నియమిస్తే జనాబ్ జిన్నా ఒప్పుకుంటాడుగాని, జాతీయవాది అయిన కాంగ్రెసు ముస్లిమును చేరిస్తే ఒప్పుకోడన్నమాట. ఇది, రాజప్రతినిధితో దాదాపు 90 నిమిషాలసేపు సంభాషణ జరిపి, జిన్నా తిరిగివచ్చిన తర్వాత, సిసిల్ హోటలు లాబీవర్గాలద్వారా వినవచ్చిన విషయం

పంజాబ్ యూనియనిస్ట్ పక్షానికి చెందిన ముస్లిములలో ఒకరి నైనా వైస్రాయి కార్యవర్గంలో స్థానం ఇవ్వడం అవసరమని జనాబ్ జిన్నాను కొందరు ఒత్తిడిపెడుతున్నట్లుకూడా తెలియవస్తున్నది.

జూలై 9 వ తేదీ సోమవారంనాడు వైస్రాయ్ వేవెల్ రాష్ట్రపతి మౌలానా ఆజాద్‌ను తన భవనానికి ప్రత్యేక సమాలోచన నిమిత్తం పిలిపించుకోవచ్చునని కూడా వినవస్తున్నది. జనాబ్ జిన్నాలో దన సమాలోచన వివరాలన్నిటినీ లార్డ్‌వేవెల్ రాష్ట్రపతి ఆజాద్‌కు తెలియజేస్తాడు కాంగ్రెసు పంపిన ప్లీడాబితాను గురించికూడా వీరు ఉభయులూ చర్చిస్తారనే అనుకోవచ్చు ముస్లిం ప్రాతినిధ్యం విషయంలో ప్రస్తుత బ్రిటిషుభారతపరిష్కారానికి మరొక కొత్తపద్ధతిని కూడా ఆలోచిస్తున్నారు వైస్రాయి కార్యవర్గంలో పనిచేయవలసిన మహమ్మదీయ సభ్యులను ముస్లిములు అధిక సంఖ్యాపరులుగావున్న రాష్ట్రాలనుంచి ఎన్నుకోవాలన్నదే ఈ కొత్తపద్ధతి అంటె, ముస్లిం ప్రతినిధులు అస్సాం, బెంగాల్, పంజాబు, సింధు, సరిహద్దు రాష్ట్రాలకు చెందినవారై వుండాలన్నమాట కొత్తి కార్యవర్గం ఏర్పడి శాసనసభలకు కొత్త ఎన్నికలు జరిగిన మీదట, ఆయా రాష్ట్రాలలో ప్రస్తుతం అధికారంలోవున్న పక్షాలేవైనా తమ అధికారాన్ని కోల్పోయేపక్షంలో, వైస్రాయి కార్యవర్గంలో ఆ పక్షాల తరపున పనిచేసే ప్రతినిధులు తమ సభ్యత్వానికి రాజీనామాలు ఇవ్వవలసి వుంటుంది ఇందుకు ఆయాపక్షాలవారు ముందుగానే ఒప్పుకోవాలి శాసనసభల ఎన్నికలలో ఆ పక్షాలు ఓడిపోయినపక్షం లో, అవి ప్రజావిశ్వాసాన్ని కోల్పోయినదన్న మాట కాబట్టి ఆపక్ష ప్రతినిధులు తమ పదవులను వదలుకోవలసి వుంటుంది

కేంద్ర, రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు కొత్తి కార్యవర్గం ఏర్పడినతర్వాత ఆరునెలలలో జరగవచ్చు ఈ కొత్తపద్ధతిలో ముస్లింసభ్యులను నియమించడానికి జిన్నా అంగీకరించేపక్షంలో, కాంగ్రెస్‌కూడా ఒప్పుకొనవచ్చునని తెలుస్తున్నది

ఎన్నికలద్వారా బలాబలాలు!

శాసనసభల ఎన్నికలద్వారా బలాబలాలను తేల్చుకోడానికి కాంగ్రెస్ సంస్థ కూడా సంసిద్ధమే వున్నది. ముస్లిములలో కూడా తెనకు పలుకుబడి వున్నదనే విషయాన్ని కాంగ్రెస్ ఎన్నికలద్వారా బాగా రుజువుచేయడానికి వీలవుతుంది

ఐతే, ఈ కొత్త పద్ధతిలో ముస్లిములకు ప్రాతినిధ్యం ఇచ్చేవిషయమై జిన్నా అభిప్రాయం తీవ్రంగా ఇంకా వ్యక్తపడడం లేదు

(4-వ పేజీలో)

మైసూరు సంస్థానం కాంగ్రెసు రాయబారం

బొంబాయి, జులై 8 మైసూరు సంస్థానం కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప గారు సంస్థాన కాంగ్రెసు కార్యనిర్వాహక మెంబరీ ఉపసంఘ సభ్యులు శ్రీ చిన్నయ్యగారు గల మైసూరు సంస్థాన కాంగ్రెసు రాయబారం సిమ్లావెళ్లడం యీ వారాంతపు ఉదయం యిక్కడికి వచ్చారు ఈ సాయంత్రం వారు తిరిగి బయల్దేరి పటేలతోజిన్న సిమ్లా చేర్తారు

సిమ్లాలో సమావేశమైయున్న నాయకులకు సంస్థాన ప్రజల సమస్యల రెండవ ఆవశ్యకతలుగల్గియుటకు తాను మహాత్మా గాంధీని, పండిత జవహర్‌లాల్ నెహ్రూను యితర నాయకులను కలుసుకొని సూచనలు తెచ్చి యున్నట్లు శ్రీ నిజలింగప్ప గారు చెప్పారు

"కమ్యూనిస్టులకు కాంగ్రెస్‌లో స్థానంలేదు"

"ఆజాద్‌ను మించిన అధ్యక్షుని 60 ఏండ్లుగా కాంగ్రెసు చూడలేదు"

శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారితో ఆంధ్రపత్రిక ప్రతినిధి ఇంటర్‌వ్యూ

చెన్నపురి, జూలై 9: 'కమ్యూనిస్టులు గత మూడేళ్లగా చేసినచేష్టలు చూస్తే వాళ్ళకు ఇప్పటి ఖండితంగా కాంగ్రెసులో స్థానం లేదు కృష్ణలోనూ, గోదావరిజిల్లాలోనూ తలకాయలు పగులుతున్నాయనీ, ఎముకలు విరుగుతున్నాయనీ పట్టాభి చెప్పాడు నేను బయట ఉంటే ఇది సహిస్తానా? వాళ్ళు అల్లా చెయ్యగలిగేవారా? వ్రజలు నిస్సహాయులు ఏమీచెయ్యలేరని వాళ్లు తెలుసుకున్నారు ఇంకా తలలు పగులకొడితాడు ఈ పద్ధతులుమాని పరిష్కారమైనదారికి వస్తేగానిసమ్యునిస్టులుకాంగ్రెసులో ప్రవేశంఇవ్వవలసినమాట ఇప్పుడుఆలోచించనవసరంలేదు."

అని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు ఆంధ్రపత్రిక ప్రతినిధిసందర్శించగా చెప్పారు

ఇప్పుడు రాళ్లు, గోడుమలు కలిపి పందెంయకు తింటున్నారు. పంతులుగారి ముఖంలో కొంచెం వయోభారం గోచరించినా జూంవై అఖిల భారత కాంగ్రెసు సంఘసభకు వచ్చేప్పటికు యెంత ఉత్సాహంతో ఉన్నారో, యెంత పటిమతో

(2 వ పేజీ చూడుడు)

వైస్రాయితో జిన్నాగంటన్నరసమాలోచన

ఈసంభాషణవివరాలనులార్డ్ వేవెల్ రాష్ట్రపతి ఆజాద్‌కు అందజేశాడా?

రాజప్రతినిధి, లీగ్ అధ్యక్షుడు తిరిగి సమావేశం కావచ్చునని సూచన

సిమ్లా, జులై 8 వైస్రాయిరాష్ట్రపతి చదివికి జనాబ్ జిన్నా సిసిల్ హోటలునుంచి ఈ సాయంత్రం 5-20 గంటలకు బయలుదేరారు లీగ్ అధ్యక్షుడు రిక్షాలో బయలుదేరే టప్పుడు సిసిల్‌హోటలు ముందుపెద్ద జనసమూహం చేరింది

వైస్రాయి లార్డ్‌వేవెల్‌తో జనాబ్‌జిన్నా దాదాపు 90 నిమిషాలసేపు సమాలోచన జరిపారు సంభాషణలు ముగించుకొని జిన్నా తిరిగివచ్చేసరికి సాయింత్రం సరిగా 7 20 గంటలైంది

రాజప్రతినిధి భవనంనుంచి తిరిగి రాగానే ఆయనను చాలామంది పత్రికా ప్రతినిధులు దర్శించారు "నే చెప్పవలసిందేమీలేదు" అన్నారు జిన్నా తిరిగి వచ్చిన వెంటనే లీగ్ అధ్యక్షులు నవాబ్ జాదా లియాకత్ అలీఖాన్‌తో చూలోచన ప్రారంభించాడు

లీగ్ వర్కింగ్ కమిటీ

ఈ అపరాహ్నం లీగ్ వర్కింగ్ కమిటీ సమావేశం రెండున్నర గంటలసేపు జరిగింది రాష్ట్రీయ పార్లమెంటరీ బోర్డుల విషయంలో అనుసరించవలసిన నియమాలు సభ్యులు ఆమోదించారు నవాబ్ మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షత వహించారు

9 తేదీ ఉదయం 10 గం ముస్లింలీగు వర్కింగు కమిటీ తిరిగి సమావేశమౌతుంది

(4 వ పేజీ చూడుడు)

"కాంగ్రెస్ అధికారం స్వీకరించాలి"

జయకర్‌గారి అభిమతం

బొంబాయి, జూలై 8 హిందూమహాసభ ప్రచారకుడు ఒకడు ఈ ఉదయం డాక్టర్ జయకర్‌గారి వద్దకు వెళ్లి వేవెల్ ప్రతిపాదనలను ఖండించి పత్రికాముఖంగా సంతోషం చేయవలసిందనీ, వాటి ఎడల తమ అసమ్మతి సూచకంగా ఇంటిమీద నల్లజండా ఎగరవేయవలసిందనీ కోరగా జయకర్‌గారు ఇలా సమాధానం చెప్పారు

"నిన్న సమావేశానికి రావలసిందని హిందూమహాసభకు ఆహ్వానం పంపకపోవడం న్యాయం గాకపోయినప్పటికీ, కాంగ్రెస్ అధికారం స్వీకరించేయాలనే నా అభిమతం"

హిందూమహాసభ ప్రచారకులు కొందరు వేవెల్ ప్రతిపాదనలు అసమ్మతిసూచకంగా ప్రదర్శనలుజరిపారు

వర్షంవల్లగాంధిజీ ప్రార్థనకు ఆటంకం

పూణా, జులయి 8 వర్షంపడ్డవలనపర్ణశాల మహాత్ముడు బహిరంగస్థలంలో ఈరోజు ప్రార్థన జరపడానికి వీల్లేక పోయింది "మనకోసం విన్నా ఇద్దరు విచారంగా చేరిక ఒకసమూహాన్ని ఆశాధీనంగంచెం లగిలో వలనవచ్చింది మహాత్ముడు ప్రజలకు దర్శనం మాత్రం ఇచ్చారు.

కాంగ్రెస్ కార్యవర్గం 4 గంటల సమాలోచన

సిమ్లా, జూలై 8 కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఈ రోజు 4 గంటలసేపు సమావేశమైంది. కాంగ్రెస్‌సంస్థ పరిస్థితినిగురించి శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశ దృష్ట్యా అంతర్జాతీయ పరిస్థితిని గురించీ చర్చించింది మౌలానా అబుల్ కలామ్ బసలో వర్కింగ్‌కమిటీ 9 వ తేదీ సాయంత్రం 2 గంటకు తిరిగి సమావేశమౌతుంది

సిరియా లెబనాన్ సమస్య

పరిష్కారానికి ఫ్రెంచివారి ప్రయత్నం

ఫ్రెంచిసైన్యంలోని సిరియా, లెబనాన్ సైనికుల విడుదల

లండన్, జూలై 8 ఫ్రెంచివారు సిరియా లెబనాన్లనుండి తమ సైన్యాలలోకి తీసుకొన్నవారిని వదిలివేశారు ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతంలోని రాజకీయ నేతలూ, పరిశీలకులూ సంతోషం వ్యక్తపరిస్తున్నారు

సిరియా లెబనాన్లలో ఫ్రెంచివారి పెత్తనంకింద పనిచేస్తున్న అరబ్బులు ఇంకా కొన్ని రాష్ట్రాలు అటు అర్థికాలకు, రాజకీయాలకూ సంబంధించినవి ఇవైనా లిబియాలో కంటె సిరియాలో తక్కువ కీటివిషయంలోకూడా ఫ్రెంచివారి పెత్తనం క్రమంగా తొలగవచ్చునన్న ఆశ కనపడుతోంది

ఫ్రెంచివారి నిర్ణయం ఆరబ్ రాజ్యాలవారికి ఏమనిపించిందో ఇంకా తెలియలేదు ఇవ్వాళ సిరియా, లెబనాన్ ప్రభుత్వాలవారు సమావేశం అవుతున్నారు. అక్కడ ఫ్రెంచివారు సైన్యాలు మాత్రం ఫ్రెంచివారి నిర్ణయం చాలా ప్రధానమైనదనీ, అందరూ కోరిన పరిష్కారం కుదిరేందుకు తోడ్పడుతుందనీ అంటున్నారు.

నాయకత్రయ సమావేశం

ట్రూమను ప్రయాణం

వాషింగ్టను, జూలై 9 బర్లిను వర్గంలో నూర్నలు స్టాలిన్, చర్చిలు, ట్రూమనుగార్లు సమావేశం జరుగుతున్నది ఈ సమావేశానికి అమెరికానుంచి ప్రెసిడెంటు ట్రూమనుగారు బయలుదేరి జెర్లిరని గత రాత్రి వాషింగటను రేడియోలో ప్రకటింపబడెను అమెరికా ప్రభుత్వ కార్యాలయంవారు యీ వార్తను ధృవపరచలేదు ట్రూమనుగారు తమవెంట 100 మంది సలహాదార్లను తీసికొని జెళ్లారు

5 వారాలు లేక 7 వారాలు వరకు ట్రూమనుగారు తిరిగి అమెరికా చేరరు బర్లిను మీటింగు అయినతర్వాత ఇటలీ, లండనుకు వెళ్లితారు

చైనా-రష్యా సమాధానయత్నం

స్టాలిన్, డాక్టర్ సూంగ్ సంప్రతింపులు

చుంకింగ్‌నుంచి చైనాప్రధానికి సలహాలు

మాస్కో, జూలై 8 చైనా ప్రధానమంత్రి డా॥ టి. వి. సూంగుతో గతరాత్రి మార్షల్ స్టాలిను సంభాషించెను.

చుంకింగునుంచి సూంగుగారికి రావలసిన సందేశములు మాస్కో నువచ్చినవి అందువల్ల రష్యాకు చైనావ్యవహార సమస్యలను గూర్చి మరికొంత చర్చించుటకు సిద్ధంగా ఉన్నారు

రష్యాకు అధికారులతో సూంగుగారు మాట్లాడిన విషయములను చుంకింగుకు తెలియజేశారు చుంగింగులోని అధికారులు ఆ విషయములను మరి ఎత్తించి రష్యా-చైనా సంబంధ వ్యవహారములు గూర్చి ఇంకా చర్చ జరుగవలసిదిగా డా॥ టి. వి. సూంగును కోరిరి ఈ చర్చలు చాల సులభతరంగా ఉండగలవని మాస్కోలోని చైనా రాయబారి ఆశాభావం గా ఉన్నాడు.

యేనాను ప్రజల పట్టుదల

చైనా ఈశాన్యభాగంలో కమ్యూనిస్టు పరగణాగా ఉన్న యేనాను చుంకింగు ప్రభుత్వంలో చేరుటకు అంగీకరించుటం లేదు చుంకింగు నగరంలోకూ మింగు పార్టీ ప్రభుత్వమే యిస్తారు ఉన్నది యేనానులో ఉన్నది కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వం ఏ పార్టీకి చెందినవంటే మ్యావర్తులద్వారా యేనానులోని అధికారవర్గమును అర్థించుటకు ఎంతో ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది

చుంకింగులో మిత్రమండలిప్రభుత్వము ఏర్పాటు చేయవలసినదిగా కమ్యూనిస్టులు కోరుతున్నారు సమయము 12 తేదీని సమావేశపరచి, సేనలు అసెంబ్లీ సభను కూడుకుంటాయని సభగా మాత్రమేగాక అఖిలపక్ష మహాసభగా సమావేశపరచవలెనని యేనానులోని కమ్యూనిస్టులు కోరిరి

1-6-45 నుండి
"కోప్రా టెండర్‌గం"
"కోప్రా వైట్"
టూత్‌పేస్టుల ధరలు యింకను తగ్గింపబడినవి.
మద్రాసు డిస్ట్రిబ్యూటర్లు:
ఓరియంటల్ సర్కంటైల్ ఏజన్సీ,
ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

సంతానప్రదాయిని
మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే
[illegible] స్త్రీలు మా మందుకు [illegible] యేడ్రాలు పుచ్చుకొన్న సంతానవతులగుదురు 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు.
ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది
ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7 మోతాదులుండును.
వెల రు 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు
అడ్డగను యీ దినువ అడ్రసుకు వ్రాయండి —
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి డి టి పోస్టు బాక్సు 34, ఢిల్లీ 1 (2-0)
LADY DOCTOR, ZENANA DAWA KHANA
C D. T. Post Box 34, DELHI.

గంటల పంచాంగం

పార్థివ సం॥ ఆషాఢ శు॥ ప్రథమ
1945 సం॥ జూలై 10 మంగళవారం
సూ॥ ప్ర॥ కా॥ 6-40 పుర ప 12-55 వర్జ్యం
గా 9-1 మొ॥ 10-28 కు.

శు॥ ద్వితీయ జూలై 11 బుధవారం
బు॥ ద్వి॥ సా 6-23 పుష్య ప 1-14 వర్జ్యం
రా 2-28 మొ 4-7 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ ఆషాఢ శు॥ ప్రథమ
మంగళవారము

ఒరిస్సా ఆంధ్రులు

ఒరిస్సాలో ముప్పదేండ్లనుండి యిల్లు కట్టుకొనియుండి, 50 సంవత్సరాలనుండి కాపరం చేస్తున్న వారికే, స్వరాష్ట్రీయులుగ పరిగణించే డామిసైలు సర్టిఫికేటు ఇవ్వవలెనని, ఒరిస్సా డామిసైలు కమిటీవారు సిఫార్సుచేసినట్లు, నిన్న నీ పత్రికలో ప్రకటింపబడిన నివేదికబట్టి తెలుస్తున్నది. ఈ ప్రకారం చేసినట్లయితే ఒరిస్సా రాష్ట్రంనుండి, అన్యభాషలవారు ఒకతరంవారు పూర్తిగ తరిమివేయబడుదురు. ఒరిస్సా ప్రత్యేక రాష్ట్రమయినప్పటినుండి అంధున్న తెలుగు, బెంగాలి, హిందీ మున్నగు అన్యభాషల వారికి ఉండవలసిన హక్కులను నిరాకరించుచు, సవతి తల్లి ప్రేమనే చూపుచున్నది. ప్రభుత్వోద్యోగాలకు కాని, కాలేజీలలో ప్రవేశానికి గాని యీ డామిసైలు సర్టిఫికేటు ఉంటేనే గాని, అన్యభాషలవారికి వీలులేదన్నారు. ఈ సర్టిఫికేటు యిచ్చే అధికారులు తాశీల్దారు మున్నగు వారు సర్వదా ఉత్కళులయి నందున అవి లభించుట కష్టము. ఆంధ్రులు బెంగాలీలు ఎంతో అందోళన చేయగా, ఆ నియమాలను సడలించుటకై నియమింపబడిన విచారణసంఘంవారు, సడలించుటకు బదులు మరింత బిగువుచేసిరి. ప్రాత నియమంప్రకారం పదేండ్ల నివాసమున్న అన్యభాషలవారికి సర్టిఫికేటు యివ్వవచ్చు. ఇపు డా కాలనియమం పెంచి, ఉద్యోగాదులకే కాక, వ్యాపార పారిశ్రామిక సంస్థలకు పెట్టుబడి మంజూరు చేయుట, లైసెన్సు లిచ్చుటకు గూడ, యీ డామిసైలు సర్టిఫికేటు నియమం వుండాలని సిఫార్సు చేసిరి. ఇంతకన్న దారుణం వేరొండు ఉండబోదు. ఒరిస్సా ప్రత్యేకరాష్ట్రమయినపుడు, తెలుగుప్రాంతాలు కొన్నింటిని అందు చేర్చియుండి ఆ ప్రాంతాల నివసించు ఆంధ్రులు, తరతరాలనుండి వున్నవారు, ఒక్కమూరుగ పరరాష్ట్రీయులయి పోతారా? సుమారు పదిలక్షలమంది ఆంధ్రులు, గుంచుమించు అంతమంది బంగాలీవారు ఒరిస్సాలో స్థిరనివాసులు గలరు. ఒరిస్సాలో వారి సంఖ్య అల్పసంఖ్యయే గావచ్చు. వారికి తగు సౌకర్యములనొసంగి, కూడదీసుకొని మైత్రితో నుండినచో ఉత్కళులకు శ్రేయస్కరముగాని, యీ కఠిన నియమములు అమలుజరిపి, విసిగించి రాష్ట్రంనుండి తరిమివేయు ప్రయత్నములు చేయుట, ఒరిస్సాకే నష్టదాయకరమగును. ఒరిస్సా అడ్వకేటు జనరలగు వి. కె. నాయుగారు, బెంగాలీ డామిసైలు నిర్ణయమును ప్రసంగించుచు "ఒరిస్సాలో నివసించుచు సేవ చేయుచున్న వారందరు, బెంగాలీలు యితరులు సరిసమానులుగ నెంచబడవలెనుగాని, అన్యులుగా భావింపరాదని" తెలిపియుండిరి. వారి సలహాను ఒరిస్సా అధికారులు పాటించిన మేలగును. అసలీ డామిసైలు సర్టిఫికేటు పద్ధతే అనవసరంలేదు. ఈ డామిసైలు కమిటీయే అనవసరమని ఒరిస్సా మాజీప్రధాని విశ్వనాథ దాసుగారొకపుడునుడివియుండిరి. పరిపాలనా వ్యవహార దక్షులగు వారే అట్టి అభిప్రాయం సెలవిచ్చియుండ, కాంగ్రెసునుండి వీడి పల్లాకిమిడి మంత్రివర్గమున ందు చేరిన గోదావరీశ మిశ్రగారు అధ్యక్షులుగానున్న యీసంఘం వారి సిఫార్సులను, ఒరిస్సా ప్రభుత్వంవారు శ్రద్ధగ పరిశీలించిగాని ఉత్తరువులు జారీ చేయరాదు. కమిటీలోనున్న అన్యభాషా ప్రతినిధులందరును భిన్నాభిప్రాయములు సూచించియుండిరి. వారి అభిప్రాయము సులభంగా త్రోసివేయ దగ్గదికావు. బీహారురాష్ట్రంలో బెంగాలీ నివాసులకు సర్టిఫికేటుల విషయమున వెనుక తగవు వచ్చినపుడు, కాంగ్రెసు అధ్యక్షులగు రాజేంద్రప్రసాదుగారు ఒక అవార్డు (నిర్ణయం) యిచ్చియుండిరి. ఒరిస్సాలో డామిసైలు సర్టిఫికేటుల విషయమునందు గూడ, ఆయవార్డులోని సూత్రము లనుసరించిన కొంత న్యాయంగా నుండును.

ఉద్యోగ వ్యాపారములందే గాక, విద్య నేర్పు విషయంలో గూడ ఉత్కళసోదరులు తోడి ఆంధ్ర నివాసులకు చాల అన్యాయం చేయుచున్నారు. ఉత్కళ విశ్వవిద్యాలయం స్థాపింపబడగానే, తెలుగు ప్రాంతాలందు తెలుగు ద్వారా విద్య నేర్పు పద్ధతి తీసివేసిరి. నిరుడు మెట్రిక్యులేషను పరీక్షకు, తెలుగులో పరీక్షాపత్రములందు వ్రాయుటకు అనుమతించుచు అకడమిక్ కౌన్సిలువారు తీర్మానించియుండిరి. ఆ రీతిగా వ్యాసయినవారిని గూడ వ్యాసుగానట్లే నిర్ణయించాలని గోరుచు, లింగరాజు పాణిగ్రాహి గారొక తీర్మానం సెనేటులో ప్రతిపాదింప సూచించిరి.

ఇట్టితీర్మానాన్ని సెనేటు అధ్యక్షులు, ఛాన్సలరు చర్చకు అనుమతింపరనే ఎంచవచ్చును ఉత్కళ విశ్వ విద్యాలయ ప్రారంభోత్సవ సమయమున, ఛాన్సలరగు గవర్నరును, వైసుఛాన్సలరును అన్యభాషవారిపై స్పర్ధలేకుండ తమ విశ్వవిద్యాలయము నిర్వహింపబడునని వెల్లడించిన సదుద్దేశముల కిది పూర్తిగ విరుద్ధముగ నున్నది. కనుక యీ అన్యాయపు కోర్కె నిరాకరింపబడు ననుటకు ఎట్టి సందేహమును లేదు.

కాని, పై తీర్మానం ఒరిస్సాలోని కొందరు ఉత్కళ ప్రముఖుల మనస్తత్వమును వెల్లడి చేయుచున్నది. ఎలాగయినా పూర్తిగ ఓడ్రులున్న ప్రాంతం ప్రత్యేక రాష్ట్రంగా నేర్పడుటకు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ప్రకటన

1945 కృష్ణా పుష్కరం

1945-వ సం॥ జూలైనెలలో జరుగు పై పుష్కరసందర్భమున, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేవారు, యుద్ధపరిస్థితుల వలన స్పెషల్ ట్రెయినులను దేశాటు చేయుటకు వీలుగాదని తెలియజేయుటకు చింతించుచున్నారు. ఈ ఉత్సవ సందర్భంలో రైలుచార్జీ - కన్ సెషన్లుకూడా వుండవు.

అన్ని ట్రెయినులలో స్థలము పూర్తిగా నిండిపోయి యుండును కావున యీ పుష్కరమునకుగాను రైళ్లలో ప్రయాణము చేయ వలదని ప్రజలకు గట్టిగా హెచ్చరిక చేయడమయినది.

మదరాసు. 12-6-1945. } డి. ఒ. తామస్, ఆక్టింగు చీఫ్ కమర్షియల్ మేనేజరు.

బాంబే మ్యూచుయల్

లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)

గత 74 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY Ltd.

భారతదేశమున అనాదిగా నున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

హెడ్ ఆఫీసు:

బాంబే మ్యూచుయల్ బిల్డింగు,

పోర్టు, బొంబాయి.

సరసమైన షరతులపై ఏజంట్లు కావలెను.

ఈ దిగువ అడ్రసుకు దరఖాస్తులు పంపుడు:

యస్. వీ. రామస్వామి అండ్ బ్రదర్సు,

మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:

బాంబే మ్యూచుయల్ బిల్డింగు, యెస్ప్లనేడ్, మద్రాసు.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegram : "Santha" Trichinopoly

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు

రిజిస్టర్డు

నం. 61228 నం. 61228

రాయల్ స్టార్ వజ్రములు

గ్యారంటీ పౌను గెట్టిడిమ్మిలో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.

బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,

షరాఫు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

రిజువైన్ ఔషధక్రమముచే

యౌవనపు

ఆనంద దినములు

తిరిగి పొందండి.

యౌవనం తిరిగి పొందేది ఎట్లు?

ఆశ్చర్యమేమంటే యౌవనం వారంరోజులలో తిరిగి సమకూరుతుంది కాని ఈ వారంరోజులు నిష్కర్షగా ఆత్మనిగ్రహం అవలంబించాలి. కాబట్టి ఇలా నిగ్రహించగలవారు ఈ ఔషధం ఉపయోగించాలి. మొదటిరోజునే ఒక అద్భుతమైన మార్పు కనబడుతుంది. చెయ్యవలసిందంతా దీనిని వారంరోజులు నిగ్రహించటం. ఆ పైన సంవత్సరాలతరబడి మీకు తిరిగి జవసత్వాలు లోపించవు. రెండు మందులున్నవి - ఒకటి లోపలకు పుచ్చుకొనేది, రెండవది పై పూతకు. ఈ ఔషధ క్రమమంతా కలిసి రిజువైన్ అని ప్రసిద్ధిపొందింది. లోపలి మందు మొదటి మోతాదే సర్వసంపూర్ణమైన మార్పు ఆరంభమైనట్లు మహత్తరంగా పనిచేస్తుంది. పై పూత మందుకూడా మొదటిరోజునుంచే అద్భుత శక్తి చూపిస్తుంది. మనిషినిబ్బరపోతాడు. ఏమంటే ఒక సముద్రమంత శక్తి, ఉత్సాహం, విద్యుత్ప్రవాహంగా పొంగివస్తుంది. ఈ ఔషధములను ఆరోగ్యవంతుడుపయోగించినా అతడు పూర్తియౌవనం ఆనందిస్తాడు.

వెల: పూర్తి క్రమం రు. 5/- పోస్టేజి అ. 10/-లు అదనము.

7 రోజులు పూర్తిగా ఆత్మనిగ్రహం అవలంబిస్తామని వాగ్దానం చేసే వారికే ఈ మందులు పంపబడుతవి.

Address to - AKSIRI DAWAKHANA,
Kalan Mahal (A. P. M.) P. B. 41, DELHI.

ఆహారపదార్థాల ధరల నిర్ణయము

కావలసినన్ని గోధుమలు

శ్రీ వాస్తవ ప్రకటనము

న్యూఢిల్లీ, జూలై 6. ఇండియా ప్రభుత్వమువారు ఈ సంవత్సరమున్నూ ఆహారపదార్థాల ధరలనూ ఆహారపదార్థాల పద్ధతినీ నిర్ణయించుటమే కాకుండా కేంద్రములో కావలసినంత వరకు గోధుమలను నిలవకూడా చేయదలచినారు. ఈ విషయము ఆహార సభ్యుడు సర్. జె. పి. శ్రీవాస్తవ యీ రోజున చేసిన ప్రకటన మూలకముగా తెలియజేసినాడు.

"ఈ సంవత్సరము జులై మాసము లగాయతు డిశంబరుమాసమువరకున్నూ ప్రతి మాసమున్నూ ఒకలక్ష టన్నుల గోధుమల దిగుమతికి ఇండియా ప్రభుత్వమువారు గ్యారంటీ చేస్తున్నారు."

ఆ ప్రకటనలోని ముఖ్యాంశములు.

భారతదేశములోతయారుఅయ్యేఆహారపదార్థాలలోటును భర్తీచేయడానికి ప్రతి సంవత్సరమున్నూ ప్రతి నాల్గు మాసాలకు న్నూ ఎంత దిగుమతి చేసుకోవలసి ఉండేదిన్నీ, అనేక అనిశ్చయ విషయాలమీద ఆధారపడి ఉంటూఉంటుంది. (1) ప్రతి సంవత్సరమున్నూ మనసూలు అయ్యే ఆహారపదార్థాలు దిగుబడిలో ఇరవైలక్షలు మొదలు ముప్ఫయిలక్షల టన్నులవరకున్నూ తేడా ఉంటూఉంటుంది. (2) తినేపదార్థాలలో గార్పులు ఉంటూఉంటవి. (3) జనాభా పెరుగుదల (4) పట్టణాలలో రేషనింగ్ ఆచరణలో పెట్టినందువల్ల నిలవచేయడమున్నూ దొంగఅమ్మకమున్నూ పోయింది. (5) యుద్ధసమయము అయినందువల్ల ఓడలలో ఆహారపదార్థాలను తెప్పించడానికి వీలు అయ్యేదీలేనిదీ ముందుగా తెలియదు. (6) ప్రపంచములో ఇతర దేశాలలో మహా మహా లు అయ్యే ఆహారపదార్థాల అంచనా ముందుగా తెలియదు. ఈ కారణాలవల్ల ఏసంవత్సరానికి ఎంతకావలసిందీ ముందుగా నిర్ణయించడము సులభసాధ్యమయిన విషయము కాదు. అందువల్ల ప్రపంచానికి అంతటికి ఆహారపదార్థాలు సరఫరా చేయడానికి ఏర్పడ్డ వాషింగటన్ ఫుడ్ బోర్డు వారితో సంబంధము ఉండడానికి సార్వభౌముని ప్రభుత్వముతో సాధ్యము అయినంత సన్నిహితసంబంధముతో ఉండవలెను.

ఈ విషయములో ఎప్పటికప్పుడు పరిశోధనలు జరుగుతూ ఉన్నవి. దిగుమతుల విషయమున్నూ గమనించడమవుతూఉంది. 1943లో ఆహారపదార్థాల దిగుమతి ఆరంభము అయినప్పటినుంచిన్నీ నౌకలలో దొరికే వీలునుబట్టి దిగుమతులలో హెచ్చుతగ్గులు వస్తూఉన్నవి.

ఈ సంవత్సరము స్థితిగతులు మరింత క్లిష్టము అయినవి. ఆస్ట్రేలియాలో గోధుమల పంట యీ సంవత్సరము పోయింది. అందువల్ల మరీ దూర ప్రాంతాలనుంచి నౌకలు గోధుమలను తీసుకొని రావలసి వచ్చింది. దీనికి తగ్గట్టుగా కిందటి సంవత్సరము ఆస్ట్రేలియా రెండువైపులా అనగా అటు యూరపులోనూ ఇటు దూరప్రాచ్యములో ఘోరముగా యుద్ధము సాగించడానికి సంకల్పించినట్లు మిత్రరాజ్యాలవారు ప్రకటించినారు. అందువల్ల నౌకలలో ఆహారపదార్థాలు రప్పించడానికి అంతరాయములు వచ్చినవి. అట్లా అయినప్పటికిన్నీ కిందటి ఆరు మాసాలలోనూ మనకు కావలసినదంతా తెప్పించగలిగినామనే నా అభిప్రాయము.

ఆస్ట్రేలియానుంచి గోధుమల సప్లయి కెనడా దేశానికి మారిపోయింది. 1943 సంవత్సరాంతాన కెనడా గవర్నమెంటువారు ధర్మముగా పంపిస్తాము అని వాగ్దానము చేసిన లక్ష టన్నుల గోధుమలను పంపించినారు. ఈ దానము బెంగాలు క్షామనివారణార్థము కెనడా ప్రభుత్వమువారు చేసినారు. ఇప్పుడు బెంగాలుకు దీనితో నిమిత్తములేదు. అందువల్ల ఆహారము కొరతగా ఉన్న ప్రదేశాలలో ధర తగ్గించి ఆహారపదార్థాలు అమ్మడానికి వీలు అవుతుంది.

ఈ సంవత్సరము మన దేశములో గోధుమలు నూటయాభైలక్షల టన్నులు పండులవని అంచనా వేయడము అయింది. కిందటి సంవత్సరము గోధుమలు తొంభై ఏడు లక్షలే అయినవి. ఇప్పుడు పంజాబు పయిరుమాసే అంచనా వేసినదానికన్నా ఎక్కువగా గోధుమలు పండునని తేలుతున్నది.

మంచిపంటవల్లనున్నూ దిగుమతుల పొదుపువల్లనున్నూ ఈ సంవత్సరము ఆహారపదార్థాలు ధరలూ ఆహారపద్ధతినీ నిర్ధారణచేయడమే కాకుండా కేంద్రములో తగినంత నిలవచేయడానికి కూడా వీలు అవుతున్నది.

ఈ సంవత్సరారంభములో ఉత్తర హిందూస్థానములో కొన్ని జిల్లాలలో గోధుమలు పండే ప్రాంతాలనుంచి గోధుమలు సరఫరా కాక యిబ్బంది కలిగినందువల్ల ప్రత్యేకపుధరలు బంధ్లు వేసి పెద్దపెద్ద స్టాకులను సరఫరా చేయవలసివచ్చి గిరి. ఇంకా పెద్ద స్టాకులు కావలసి డిపోలో నిలవ ఉంచవలసివచ్చింది

రావిపాడు కేసు

ముద్దాయిల విడుదల

గుంటూరు, జూలై 5: క్రిమినల్ ప్రొసీజరుకోడ్ 307, 435 సెక్షన్ల ప్రకారం చార్జీపెట్టబడిన యస్. రాజయ్యను, ఎస్. సోరయ్యను, మరి ముగ్గురు రావిపాడు వాస్తవ్యులను అడిషనల్ సెషన్స్‌జడ్జి నిన్న ఎనిమిదిగురి ఏకాభిప్రాయ మంగీకరించి విడిచివేశారు.

ఒకటో, రెండో, మూడో ముద్దాయిలు బంధువులు. మిగిలిన ఇద్దరు స్నేహితులు. రావిపాడులో ఉండే (ప్రాసిక్యూషన్ ఒకటోసాక్షి) రత్తయ్యకును ముద్దాయిలకును విరోధము. మంగళగిరి స్టేషన్ వంబూర్ పోలీసుమేరలో ఒకటో రెండో ముద్దాయిల సోదరుడు ఖూనీ అయినాడు. ముద్దాయిలు రత్తయ్యను చాలా అనుమానించినారు. అది మొదలు రత్తయ్య ముద్దాయిలకు భయపడి పోయి అత్తలూరు గ్రామంలో మేనమామ యిండ్లో ఉంటూవచ్చాడు. 1944 డిసెంబరు 8 రాత్రి రావిపాడు తిరునాళ్ళ చూచివలెనని రత్తయ్య నరసరావుపేట స్టేషన్‌లో దిగి రావిపాడు పోవుచుండగా రత్తయ్య వచ్చిన సంగతి తెలుసుకొని ముద్దాయిలు రత్తయ్యపైనపడి కర్రలతో మోదినారు. ముద్దాయిలు అయిదుగురున్ను ప్రాసిక్యూషన్ 14వ సాక్షియైన గడ్డిమోపుకర్త రత్తయ్యను చెర్చి అతణ్ణిచంపే ఉద్దేశముతో కాళ్లకు మంటబెట్టి అది మండుచుండగా రత్తయ్య కాలిపోతాడనుకొని ముద్దాయిలు అందరూ పారిపోయినారు. తెలివితప్పియున్న రత్తయ్య తెలివివచ్చినమీదట మంటలలోనుంచి మెల్లగా తప్పుకొని ప్రాసిక్యూషన్ 7, 8, 9, 10, 11, 12 సాక్షులకు తనఅవస్థ చెప్పుకున్నాడు. మరుసటి ఉదయం రత్తయ్యను సర్కారీ ఆస్పత్రిలో చేర్చారు.

—ఇదీ ప్రాసిక్యూషన్ కథనము

ప్రాసిక్యూషన్ తరఫున 11 మంది సాక్షులను విచారించారు. ముద్దాయిలు నిర్దోషులమని చెప్పుకున్నారు. ఎనిమిదిగురందరూ ముద్దాయిలు నిర్దోషులన్నారు. వారితో ఏకీభవించి అడిషనల్ సెషన్స్ జడ్జి ముద్దాయిలను విడిచిపుచ్చారు.

ప్రాసిక్యూషన్ తరఫున ఎడిషనల్ ప్రాసిక్యూటర్ వి. సూర్యనారాయణగారు, ముద్దాయిల తరఫున జి. వి. రాఘవయ్య, మన్నవ నరసింహంగార్లును వాదించారు.

పల్లపాడు కేసు

ముద్దాయి విడుదల

గుంటూరు, జూలై 5: పల్లపాడు కేసులో ముద్దాయి ప్రత్తిపాడు కాపరస్తులు టి. పిచ్చయ్యను విడిచి పుచ్చుమని సెషన్స్‌జడ్జి పి. రామకృష్ణగారు నిన్న తీర్పు ఇచ్చారు.

1945 జనవరి ఒకటోతేదీ రాత్రి పల్లపాడుగ్రామ సమీపాన టి. రాఘవయ్య పొలంలో రెండెడ్లబండీ అడుసున మంచం మీద ఏ. వీరాస్వామిన్నీ, కె. రమణమ్మను పండుకొని ఉండగా ముద్దాయి టి. పిచ్చయ్య మరి ముగ్గురు తోడుతీసుకొనిపోయి వీరాస్వామిని గొడ్డలితో వేసి నాడనిన్నీ, రమణమ్మను నీళ్లగుంటలో పడేసినాడనిన్నీ క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 302, 307, 34, 109 సెక్షన్ల ప్రకారం కేసు పెట్టినారు. గాయాలవల్ల వీరాస్వామి చచ్చిపోయాడు. రమణమ్మ బ్రతికింది.

ముద్దాయి నిర్దోషియని తెలుపుకున్నాడు. ఎనిమిదిగురిలో ఇద్దరు ముద్దాయి దోషి అనిన్నీ, ఇద్దరు ముద్దాయి నిర్దోషి అనిన్నీ చెప్పినారు. ప్రాసిక్యూషన్ తరఫున 12 మంది సాక్షులను విచారించినారు. ముద్దాయి తరఫున జి. వి. రాఘవయ్య, ఏం. నరసింహంగార్లును, ప్రాసిక్యూషన్ తరఫున డి. యస్. చౌదరిగారు వాదించారు.

నాయకుల విడుదల ఉత్సవం

గుంటూరు జిల్లా 5 గురి అరెస్టు

గుంటూరు, జూలై 5: ఈ తాలూకా పొన్నపల్లులో కాంగ్రెసు నాయకుల విడుదల సందర్భమున జూలై 15 న ప్రభుత్వాధ్యక్షులకు భిన్నంగా ఉత్సవం చేసినారని తాళ్లూరి పోలీసువారు పన్నెండు భరతాల్లో, కసుకు అంకిరెడ్డి, దొంతిరెడ్డి శివారెడ్డి, కుంగరా మస్తానురెడ్డి, యేరువ మస్తానురెడ్డిగార్లను నిన్న మధ్యాహ్నం అరెస్టుచేసి సంగళూరి సబ్ మేజిస్ట్రీలు ఎదుట హాజరు పరచినారు. వీరు అయిదుగురు జామీనుపై విడుదల అయినారు.

సర్ రామస్వామి మొదల్యారు

లండను జులై 8. సాన్ ఫ్రాంసిస్కోనుండి అందుతున్న లిబరేటరు విలేకరులతో సర్ రామస్వామి మొదల్యారుగారు తెలిపారని రూఢిగా తెలిసింది. వారి రాకను అమెరికాలో మన్నారు. కొన్ని రోజులవరకు అక్కడనే ఉంటారు.

ఏలూరు కొట్లాట

నిందితులకు జామీను నిరాకరణ

ఏలూరు, జూలై 7: మొన్న కూరగాయల బజారులో దౌర్జన్యంజరిగిన సందర్భమున అరెస్టుచేయబడిన ఎనిమిదిమందిని 10 రోజులు రిమాండ్‌లో ఉంచుటకు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగారు ఉత్తరువు చేశారు. నిందితులను జామీనుపై విడుదల చేయవలసిందని మేజిస్ట్రేటుగారి ఎదుట పిటిషను దాఖలుచేయబడెను. ఈ 8 మంది మీదా ఇండియన్ పీనల్‌కోడ్ సెక్షను 148, 149, 323 క్రింద డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సు 38 కింద కేసు దాఖలైనట్లుకూడా తెలుస్తున్నది.

బాపినీడుగారి నిరసనం

"ఏరోజు ఎక్కడ దౌర్జన్యం జరుగుసంగో తెలియదు. మొన్న ఏలూరుబజారు వార్తలపై జరిగిన కమ్యూనిస్టులదాకి ఎవరికీ ఆశ్చర్యము కలిగింపనవసరంలేదు" అంటూ మాజీ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ మాగంటి బాపినీడుగారు ఇలా ఒకప్రకటన చేయుచున్నారు.

"తాము నిర్దోషులమనీ, కాంగ్రెస్ వారు రౌడీలను ప్రోగుచేసి కమ్యూనిస్టులను కొట్టుటకు పంపుచున్నారని పచ్చి అబద్ధములతో కరపత్రములు పంచిపెట్టుటకూ వారికి పరిపాటిఅయినది. కాంగ్రెసుసేవకుల దురాక్రమణలు, వారినిగురించి నీచముగా ప్రచారముచేయుట కమ్యూనిస్టుల కార్యక్రమములో ముఖ్యభాగమైనది. ఏలూరుకార్మికులు కమ్యూనిస్టు ప్రవర్తనను నిరసించుటకు శాంతియుతముగా వార్తాళము జరిపినందుకు వారిని అభినందించుచున్నాను."

ఏలూరు వర్తకుల హర్తాళం

అధికార్లకు విన్నపం

ఏలూరు జులయి 6: నిన్న బజారులో జరిగిన దౌర్జన్యానికి నిరసనగా మెయిన్ బజారు వర్తకులందరు నేడు పూర్తి హర్తాళం జరిపారు. పశ్చిమగోదావరి జిల్లా ఎసోసియేషన్ మర్చంట్స్ చేంబర్ సర్వసభ్య సమావేశం కట్టా సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగినది. నిన్నటి ఉదంతానికి నిరసన తెలుపుతూ యీ విషయం జిల్లా అధికార్లకు విన్నవించే నిమిత్తం ఉపసంఘం ఒకటి నియమించారు. సుమారు 300 మంది వర్తకులు ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టరు వద్దకును, పోలీసుసూపరింటెండెంటువద్దకును పోయి నిన్నటి దారుణచర్యలను గురించి విన్నవించుకున్నారు. అధికార్లు వారి విన్నపం ఆలకించి తగుచర్య తీసికొంటున్నామని, సుకాణాలు తెరువవలసిందని చెప్పారు.

విశాఖపట్నం

పోర్టు కార్మికుల కోర్కెలు

విశాఖపట్నం, జులై 5: స్థానిక హార్బర్ అండ్ పోర్టు కార్మిక సంఘం వారు వి. ఎస్. పల్లి కొండయ్యగారు అధ్యక్షతను జూన్ 29 తే సాయంత్రం సమావేశమై యీ తీర్మానములు చేశారు.

పోర్టు కార్మికుల క్షేమ క్షుభద్రతలూ దినదినదినదినం చేస్తూన్నారు అత్యధికమైయున్నప్పటికీ యీరు నిమగ్నమై అధికారులు యేమీ శ్రద్ధతీసుకోవడంలేదు అసంతృప్తిని తెలుపుచున్నది యిప్పుడైనను యేర్పరచవలసినది ప్రభుత్వమును, స్థానిక అధికారులను కోరుచున్నాము. కార్మికులకు యిండ్లవసతులు, అన్ని తరగతుల కార్మికులకు గ్రాచుయిటీ ఇచ్చు యేర్పాటు. యుద్ధమునకు పూర్వము ఉన్న పోర్టు కార్మికుల సందరను పెర్మనెంటు చేయుట; పోర్టు కార్మికుల జీతపు గ్రేడులు న్యాయముగా హెచ్చించుట, ఆకస్మికీలురు, కూలీచేసే చిన్నాన్నాళ్లకును కనీసపు వేతనము హెచ్చించుట, ఉన్నగువికావించవలెను.

పోర్టు కార్మికులు ఎనెక్స్ సర్వీసు అనిన్నీ, మిలిటరీ సర్వీసు అనిన్నీ పలు విషయమై వారియొక్క బ్యాలెన్సు యెయ్యవలసిన్నదు వారి కుటుంబసభ్యులు నివసించు యిండ్లను తీసివైచి వారి నివాస సౌకర్యములు ఏమీ చూపలేదు బ్యాలెన్సు పోర్టు స్థానిక ప్రభుత్వాధికారులు, సివిల్ అధికారులు నిరాదరణ చూపుచున్నారు ప్రార్థి అనుమతిని తెలుపవలసి పోర్టు కార్మికుల ఆరోగ్య దుర్భరముగా నున్నది కనుక ప్రభుత్వవారు వెంటనే సర్దుబాటు చేయవలెనని కోరినారు.

కీ॥శే॥ పొన్నాడరామకోటి

గుంటూరు, జూలై 6: ఈ దినము మధ్యాహ్నము శ్రీ పొన్నాడ రామకోటిగారు స్వర్గస్థులయినారు. వీరి వయస్సు అరవైమూడు సంవత్సరాలు. వీరు గుంటూరు జిల్లా రిజర్వ్ కేడర్లు మొదలుగా బహుకాలము పనిచేసి తహశీల్దారుగా పింఛన్ పుచ్చుకొని స్వగ్రామము అయిన గుంటూరులో నివసిస్తూ ఉన్నారు. చాలా చదువుకొన్నవారు. బ్రాహ్మణులు. శ్రీ కళ్యాణానంద భారతీ గుంటూరు వాస్తవ్యులవారి ముఖ్యశిష్యులలో ఒకరు. వేదాంత మంత్రశాస్త్రములు వీరి అభిరుచి విద్యలు. వీరి మృతివల్ల గుంటూరు గ్రామ్యగ్రామ సంఘములో ఒక తారరాలిపోయింది.



జలుబుచేసిందని అనుమానం కలిగితే అర్ధరాత్రియైనా అయ్యేవరకు వేచియుండవద్దు. వెంటనే ఆ జలుబును అరికట్టండి. టుసనాల్ నిర్విమర్శయుగాను అమోఘముగాను జలుబును నివారిస్తుందని డాక్టర్లకు తెలుసును. అందువల్ల వారు దీనిని నిస్సందేహంగా సిఫారసు చేస్తారు. టుసనాల్ మీకు జలుబు దగ్గు రాకుండ కాపాడుతుంది.

TUSSANOL For COUGHS

MARTIN & HARRIS LTD., CALCUTTA

సుకుమారమైన చర్మానికి

యెక్కువ రక్షణ కావాలి

ప్రతి కోమలమైన శిశువు చర్మాన్ని కూటికూర సబ్బు Cuticura Soap కాపాడును.

కూటికూర సబ్బు

CUTICURA SOAP

గువాపలు

రాయల్ ఇండియన్ నేవీలో లైటర్ల పనులు, భారతసైన్యములో మరియు గువాస్తాల భారతసైనిక దళములో రాయల్ ఇండియన్ వైమానిక దళములో గువాస్తాల పనులు కాళీగాయున్నవి

విలువైన శిక్షణ

ఈ ఉద్యోగములలో నిపుణులై సైనిక శిక్షణపొంది అనుభవము సంపాదించితే యుద్ధానంతర భారతవాణిజ్య విధానములో ఎక్కువగా సహాయపడును.

ఉచిత భోజనము
ఉచిత దుస్తులు
ఉచిత పూర్తి జీతము

ఉచిత వసతిగృహము
ఉచిత వైద్యసహాయము

ఉద్యోగమునకువలయు యోగ్యతల విషయము పూర్తిగా తెలిసికొనుటకు ఈ క్రింద కనులరచిన ఆఫీసులలో మీకు దగ్గరగానుండు ఆఫీసుకు వ్రాయుడు

మద్రాసు : పురుసేటవైన్ హైరోడ్, పోస్టు.
బెంగుళూరు : పబ్బాక్ రోడ్.
తిరుచునాపల్లి : మధుర రోడ్
బెజవాడ : బందర్ రోడ్.
నెల్లూరు : 15 ఆఫీసర్స్ లైన్.
మైసూరు : గాంధీ సర్కిల్

కావలెను

మద్రాసు ప్రెసిడెన్సీలో సబ్ ఆఫీసుల పబ్లిసిటీ మెంట్లకు పేట్రికులు, నాన్ పెట్రికులు కావలెను. వివరములకు:-The Indo-Finance Transportation Corporation, Delhi

EDUCATIONAL

RAJA LAKHAMAGOUDA LAW COLLEGE, BELGAUM.

THE COLLEGE HAS ALready been reopened on June 20 and regular lectures have commenced. The last date for admission is 15th July 1945.

Students seeking admission to the college residency must apply forthwith as only limited accommodation is available.

45, Thalakwadi, Belgaum. | G. H. Kelkar, Principal.

నోటీసులు

మద్రాసు స్మాలుకాజీ కోర్టు

దావా నెం. 729 ఆఫ్ 1945.

వాది:—కే. తంగవేలు చెట్టి.

ప్రతివాదులు:—1 చేళ్ల వంకట శేషారెడ్డి (2) భాసనేని సుబ్బానాయుడు.

మీదటి ప్రతివాది చేళ్ల 'వంకట శేషారెడ్డి', దొడ్లసుపాలెం, కాళహస్తిపోస్టు, చిత్తూరు జిల్లా.

లావాదేవీల బాపతు వాడికి పతి వాదులు యిచ్చవలసిన రు 1227-15-0 ఖర్చులు, ప్లీడరు ఫీజు వగైరాలతో రాబట్టుకొనుటకు వేయబడిన పై దావా విచారణకు మద్రాసు, స్మాల్ కాజీ కోర్టు, చీఫ్ జడ్జి గారి యెదుట 26-7-45 తేదీ వాయిదా వేయబడినది.

సి ఆర్ రాజగోపాలాచారి, వాదితరపు అడ్వకేటు, మదరాసు, 4-7-45.

యిస్తేహారు అజమహాక్కా అవల్ ఖాల్కు-దారు కచేరి జిల్లా రాయిచూరునుంచి తారీకు ఆమరుదాదు సన్ ౧౩౫౪ర ఫసలీ

మొళద్దూ-తబుదీలు రహనాకి.

వాది:—బొగ్గులపల్లె వీరారెడ్డి.

ప్రతివాది:—పెద్దు రంగారెడ్డి

(1) బవాం పెద్దు రంగారెడ్డి తండ్రి ఆదిరెడ్డి, కులము రెడ్డి, వయస్సు 21, వృత్తి సేద్యము వ. వ్యాపారము సాకిన్ దెన్నె దేవరపాడు వ. కర్నూలు, తాలూకా కర్నూలు, జిల్లా కర్నూలు.

(2) యంగల్ రెడ్డి మైనరు సంరక్షణ కర్త అన్నయ్యగారు రంగారెడ్డి ప్రతివాదినంబరు 1.

పైకినుదహరించిన కేసులో మీ పేరట ఎన్నిసారులు సమనులు పంపినను నిజమైన అడ్రెసు లేదని సమనులు అమలుకాకుండగా తిరిగి వాపసువస్తున్నవి. కాబట్టి యీ కేసులో విచారణరుంచి వాయిదా 1945 జూలై 15 ఆదివారం ఏర్పాటు చేసి వున్నాము. యీ వాయిదా మేరకు మీరు స్వంతంగాగాని లేక వకీలుద్వారాగాని హాజరై కేసు జరుపుకోవల్సినది. లేనియెడల మీ వ్యతిరిక్తముగా కార్యాయి కావలసు షక్తు.

ఆధికారు ఉత్తర్వు.

వకీల్ సంతకము,

మరుఖాదరు ఆలీమదరుగారు మాలు జిల్లా రాయచూరు.

గుండీలు! కఫ్‌లింకులు!!

అందమైన యెనామిల్ కలరు కలవి

కొత్త డిజైనులు

గుండీలు (4 రంధ్రాల పెద్దవి)

కఫ్‌లింకులు (రబ్బరు జరుకు పెద్దవి)

ఫ్రెంచెడ్ యెక్స్‌ట్రా క్వాలిటి పెద్దవి రు 2/-

వస్తుక్వాలిటి .. రు 1/12

సెకండ్ క్వాలిటి , రు 1/8/-

అరరజత పెట్టెలు తక్కువ కాని ఆర్డర్లు మాత్రమే అంగీకరింపబడును.

పోస్టేజి వేరు. ఆర్డరుతో అడ్వాన్సు పంపవలెను

వివరములకు —S. AHMAD ALY,

16, Venkatachalam Lane, P. T. Madras.

కావలెను

కిడ్డకు, జబ్బుపడినవారికి పనికివచ్చు పేరొందిన మా యిండియన్ బార్లే "నాగన్ ఫుడ్" అమ్ముటకు యేజంట్లు, స్టాకిస్టులు కావలెను.

J SMITH & CO,

Ayurvedic Chemists,

Dacca (Bengal)

సుస్సెన్

చారుపొడి, సాంబారుపొడి

అన్నంలోని పొడినే

మీరుఎల్లప్పుడు వాడుడు

సుస్సెన్ మాన్యుఫాక్చరింగ్ రంపెనీ

గాంధినగరం, ఏజెంటు

కార్యవర్గంలో ముస్లిం ప్రాతినిధ్యం

లీగ్ హక్కు కేవలం నిరాధారము

జయరాందాస్ దౌలత్‌రామ్‌గారి విమర్శ

బొంబాయి, జూలై 8: శ్రీ జయరామదాసు దౌలత్‌రామ్ కాంగ్రెసు సభ్యులు దమా వేధానికి అధ్యక్షులుగా ఉండి ముస్లిం లీగువారే భారతదేశములో ముసల్మాను సంఘమువారి ప్రతినిధులమని చెపుతున్న క్లెయిమును సరించి ప్రసంగించినారు.

"ముస్లింలీగు నాయకులుగారు మాట్లాడుతూ వివిధ రాష్ట్ర కాంగ్రెసు సభలలోనూ మొత్తము ముసల్మాను స్థానాలు 600 అనీన్నీ, అందులో 420 స్థానాలలో ముస్లిం లీగు సభ్యులు ఉన్నారనీన్నీ చెప్పినారు. ఇది నిజమే అయినట్లయితే 600 మంది ముసల్మాను సభ్యులకు గాను. 180 మంది ముస్లింలీగువారు కారన్న మాట. అంటే ముసల్మానులలో 100 కి 70 మందే ముస్లిం లీగువారు. మిగితా నూటికి 30 మందిన్నీ ముస్లింలీగువారు కాదనేదేప్పట్టం.

రాజకీయములలో కానీ, ఇంకా యితర విషయములలో కానీ ఈ నూటికి ముప్పయి మంది ముసల్మానుల అభిప్రాయము కానీ నిర్ణయము కానీ ముస్లింలీగువారిది అనుకోడానికి వీలులేదు. నూటికి ముప్పయిమంది అంటే ఆ సంఘములో మూడోవంతు అన్నమాట. ముస్లింలీగువారు తోసివేయడానికి వీలులేని మైనారిటి సంఘమే అవుతూఉంది. ముస్లింలీగువారు పరిమిత చిత్తమువచ్చినట్లుగా స్వాధీనపరచడానికి వీలు లేదు. వీరు లేకేలేరని అనుకొని ఇష్టము వచ్చినట్లు ప్రవర్తించడానికిన్నీ వీలులేదు. ఈ మూడోవంతు సంఘాన్ని పూజ్యము చేయవలెననే ప్రయత్నము ఊహాకల్పనము. రాజకీయాలలో ఇటువంటి ప్రయత్నము అనేక ఆపదలకు హేతువు అవుతుంది. ఈపని రాజకీయముగా తప్పుకు సాహసము అవుతుంది. ఆనపదర ప్రతిష్ఠాభేదానకు మూలకారణము అవుతుంది.

నూటికి డెబ్బయిమంది ముస్లింలీగు పార్టీవారున్నూ, 1937 వ సంవత్సరము ఎన్నికలు అయిపోయిన తరువాత ముస్లిం లీగులోకి సరఫరా అయినవారు తప్ప మొదటినుంచి ముస్లింలీగు సభ్యులుకారు. ఈ విషయము మరిచిపోవడానికి వీలులేదు. ఆ సంవత్సరములో శాసనసభలు అన్నింటిలోనూ ముసల్మాను స్థానాలకు నూటికిపద కొండ మంది మాత్రమే ముస్లింలీగు సభ్యులుగా ఆరంభము అయినారు. తరువాత ముస్లింలీగుకు వచ్చిన బలము ముస్లిం మైనారిటీ జనవర్గమువారు ముస్లింలీగువారిని కాంక్షించినందువల్ల నని అనడానికి వీలులేదు. మంత్రివర్గములలో వచ్చిమార్పులవల్ల ప్రత్యేక వ్యక్తులున్నూ, ప్రత్యేకవర్గాల వారున్నూ అధికారములలోకి రావలెననే ఆశతో చేసిన ప్రయత్నఫలితముగా ముస్లిం లీగువారికి అంతబలము సమకూడింది. అందువల్ల ముస్లిం మైనారిటీ జనవర్గములో ముస్లింలీగు వారికి నూటికి 70 మంది అని అనుకోగూడదు.

సరిహద్దూ రాష్ట్రములో ముసల్మాను సంఘమువారు ముస్లింలీగువారు తమకు ప్రతినిధులుగా ఉండడానికి నిరాకరించినారు. కాంగ్రెసువాదులయిన ముసల్మాను మంత్రి వర్గము ఏర్పడ్డది. ముస్లింలీగువారు కానీ, మరొకరుకానీ యింత నిర్భయముగా ఆ రాష్ట్రములో ముసల్మానులు ముస్లింలీగుతోసి రాజనకము ఏవిధముగా తోసివేయగలరు, పంజాబులో ముస్లింలీగు మంత్రి వర్గముకూడా. బెంగాలు ముసల్మాను మెజారిటి ఉన్న రాష్ట్రము. అక్కడ ఎక్కువ మంది ముసల్మాను శాసనభాసభ్యులు ముస్లింలీగుకు వ్యతిరేకులు. సింధురాష్ట్రము శాసనసభలో ముస్లింలీగువారు అల్పసంఖ్యాకులు. రక్కిన అధిక సంఖ్యాకులయిన ముసల్మానులు గవర్నరు ఎవరిని అధికారములోకి రమ్మని ఆహ్వానిస్తే వారి పక్షము చేరుతారు.

ముస్లిం మజ్లీసు జయమాన్ ఉజేమాలు మొదిమ్లు షిఆలు యింకా యితర ముసల్మాను సంఘాలవారు ముస్లింలీగు కిక్కరించినారు. అనేక విషయములలో ముస్లిం లీగువారితో అభిప్రాయ భేదాలతో ఉన్నారు. అసలు ముఖ్యాంశాలలోనే ముస్లింలీగువారితో వ్యతిరేకాభిప్రాయములతో ఉంటూ ఉన్నారు. కాంగ్రెసువారు తలపెట్టిన శాసనోల్లంఘనోద్యమములో అనేకవేలమంది ముసల్మానులు పాల్గొన్నారు. వారందరూ ఎంతో త్యాగము చేసినారు.

లీగు క్లెయిమును అంగీకరించేట్లయితే కాంగ్రెసు హిందూ సంఘముగా మారిపోతుంది. ఇది నిజంగా దారుణమయిన విషయము. కాంగ్రెసు జాతీయ స్వాతంత్ర్యముకోసము పాటుపడుచున్న సంస్థ. జాతీయ స్వాతంత్ర్యము అంటే ఈ దేశములో ఉన్న అన్ని జాతులవారి స్వాతంత్ర్యము అని కాంగ్రెసు అభిప్రాయము. బ్రిటీషువారు తలపెట్టిన ప్రతి మార్పునూ ఇస్లాము వారు బలవంతే వెట్టుకూ ఉన్న మార్పునూ మొత్తం భారతజాతికే నని చెప్పవచ్చును.

ఇప్పుడు సిమ్లా సమావేశము తాత్కాలిక ఏర్పాట్ల కోసము జరుగుతూఉంది. అసలు విషయాన్ని ఇది మార్పు చేయలేదు. కాంగ్రెసువారి అధికారములోకి వచ్చి జయప్రదముగా కార్యక్రమాన్ని నిర్వహించడానికి కాంగ్రెసువారు జన సామాన్యములో నిరంతరము పనిచేయవలెను. మధ్యన కూర్చుండే ఏ కొద్దిమంది పరిపాలకుల చేతులలోనో నిజమయిన అధికారము ఉంటుంది అని అనుకోకూడదు. అది వివేకులయినటు వంటివన్నీ, సర్వము శిక్షణము పొందినటువంటివన్నీ జన సామాన్యము చేతులలో ఉంటుంది. ఇదే గాంధీజీ చెపుతున్న స్వరాజ్యము. ఇటువంటి స్వరాజ్యము కావలెననే కాంగ్రెసుకు బోధిస్తున్నాడు. ఇదే జనసామాన్యానికిన్నీ తెలియజేస్తున్నాడు. జాతీయప్రతి నిధులు అయినవారు తమ నియోజకవర్గమువారి తరఫున పనిచేయవలెను. నియోజకవర్గమువారు ప్రజలు హక్కులేని జనసామాన్య ప్రజలుకోసము పనిచేయవలెను. కాంగ్రెసువారు నిర్మాణత్వముతో సిమ్లా ప్రసంగాలలో పాల్గొని ప్రజాసామాన్యములో పాటుపడి పనిచేయడానికి పూనుకోవలెను. మహాత్మాగాంధీజీ తలపెట్టిన నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించడానికి పని చేయవలెను.

జిన్నా-వేవెల్ సంభాషణ

(1-వ పేజీ తరువాయి)

అప్పుడు వైస్రాయితో తన సహచరులకు తెలియజేస్తానని తెలుస్తున్నది. ముస్లింలీగు అధ్వర్యంకింద పని చేయవలసిన కేంద్ర పార్లమెంటరీ బోర్డు నియమావళిని రేపటి సమావేశంలో లీగ్ సభ్యులు చర్చిస్తారు.

ఎన్నదగిన సంఘటన

జిన్నా వైస్రాయి సమాలోచన

సిమ్లాలో యీరోజు (జులై 8) జరిగిన రాజకీయ సంఘటనలలో ప్రధానమైనది ముస్లింలీగు అధ్యక్షుడు జనాబ్ జిన్నా 90 నిమిషాలసేపు వైస్రాయితో సమాలోచన జరపడమే నని ఇండియన్ అసోసియేటెడ్ ప్రెస్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

వైస్రాయితో జిన్నా సమాలోచన సంతృప్తికరంగానే సాగినట్లు ఇర్కడి లీగ్ వర్గాలద్వారా తెలుస్తున్నది. ముస్లిం లీగ్ వర్కింగ్ ఈరోజు ఉదయం, మధ్యాహ్నం రెండుసార్లు సమావేశమైంది. నియమాలు, నిబంధనలు మొదలైన విషయములను గురించి మాత్రమే చర్చించుకున్నారు. వైస్రాయితో 90 నిమిషాల సంభాషణ పూర్తిఅయిన తర్వాత జనాబ్ జిన్నా లీగ్ వర్కింగ్ కమిటీ సమావేశంలో కొన్ని నిమిషాలుమాత్రమే హాజరు కావడానికి వీలైంది.

9 వ తేదీన జరిగే లీగ్ వర్కింగ్ కమిటీ సమావేశంలో వైస్రాయితో తాను జరిపిన సంభాషణ ఫలితాన్ని గురించి జిన్నా తెలియజేస్తారు. సరిగా అదేవేళకు వైస్రాయి యిర్దరుంచి ఏరోజో వర్తమానం వస్తుందని లీగ్ వర్గాలవారు అనుకుంటున్నారు.

వేవెల్, జిన్నాలు తిరిగి సమావేశం?

ఈ వర్తమానం వచ్చినతర్వాత వైస్రాయి వేవెల్, జనాబ్ జిన్నా ఉభయులు తిరిగి సమావేశం కావచ్చునని లీగ్ వర్కింగ్ కమిటీ సభ్యుడు ఒకడు తెలియజేస్తున్నాడు.

ఈంత్రి పొడ్డు పోయిన రెండ్రోజుల మధ్యలో వదంతి కూడా వినవచ్చింది. వైస్రాయి వేవెల్ రాష్ట్రపతి జిన్నాలానా ఆహ్వానానికు ఏరోజో వర్తమానం అందజేశాడన్, ఈ వర్తమానం వేవెల్ - జిన్నాల మధ్య జరిగిన సంభాషణకు సంబంధించినదేనని ఈ వదంతివల్ల తెలుస్తున్నది. రాష్ట్రపతి ఆహ్వానం ఎవరిలో విచారించగా ఈ వదంతి పుట్టినదేనని తేలలేదు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఈరోజు నాల్గు గంటలసేపు సమావేశమైంది. ఇంతకు మించి కాంగ్రెస్ వర్గాలలో ఎన్నదగిన సంఘటన నేదీ జరగలేదు. కాంగ్రెసు పునర్నిర్మాణ సమస్యనుగురించి, అంతర్జాతీయ పరిస్థితిని గురించీ, కాన్ఫరెన్సీ సమావేశ నిర్ణయాలను గురించి మాత్రమే కాంగ్రెసు వర్కింగు కమిటీ చర్చించింది.

కమ్యూనిస్టుల వైఖరి

పునర్నిర్మాణసమస్యల పరిశీలన సందర్భంలో కాంగ్రెసు లోపల కమ్యూనిస్టుల ఎత్తుగడ వైఖరి అవలంబించాలనే విషయాన్ని గురించికూడా వర్కింగుకమిటీ ఆలోచించవలసి వస్తుందని తెలుస్తున్నది.

1942 మొదలు కమ్యూనిస్టులు జరుపుతున్నవి గుర్చేర్యలనుగురించి కాంగ్రెసు వర్కింగు కమిటీసభ్యులకు, రాష్ట్రపతి ఆదేశాలు కాంగ్రెసువారులు అనేక ఫిర్యాదులు సంపింపి వున్నారు. కమ్యూనిస్టులకు కాంగ్రెసు సంస్థలో స్థానం వుండకూడదని మహాత్మాగాంధికి చాలామంది ప్రముఖ కాంగ్రెసువారులు సలహా ఇస్తూ వచ్చారు.

కాంగ్రెస్ ప్రమాణ పత్రంపై సంతకం చేసి నాల్గణాల చందా చెల్లిస్తే ప్రస్తుతం ఎవరైనా కాంగ్రెస్‌లో సభ్యులుకావచ్చు. కాంగ్రెస్ సంస్థలో ఏ ఇతర పక్షం వారూ సభ్యులుకా కూడదని ఇటీవల కొందరు వాదిస్తున్నారు. వర్కింగ్ కమిటీ సభ్యులు ఈ సమస్యను గురించి మరి కొంత కాలంపాటు చర్చించవచ్చు. ఈ విషయంలో మహాత్ముని మనోగత భావాలేమి? ఇంకా తెలియలేదు.

మదరాసు రేడియో

జూలై 11 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8.30; సా॥ 6.30 కే. రంగనాథన్ మ॥ 1.0 సా॥ 5.30 రాధాజయరామన్ మ॥ 2.10; ఆర్. పట్టమ్మాళ్ మ॥ 2.30 లక్ష్మీ సూర్యనారాయణ సా॥ 7.15 8.15 రా॥ యస్. పి. హంసరమ యంతి రా॥ 10.0 రికార్డులు.

మదరాసు 2 ఉ॥ 7.40; మ॥ 2.5 తెలుగులో వార్తలు సా॥ 7.0 విజ్ఞాన విజృంభణ (తెలుగుప్రసంగం) 7.15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

తిరుచినాపల్లి రేడియో

సా॥ 6.0 రా॥ 8.45 టి. కృష్ణమూర్తిపిళ్ల (ఫిడేలు) సా॥ 6.0 రా॥ 8.15 కే. యస్. రాజం కే. యస్. కమలం రా॥ 10.0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 9:

వేరుశెనగ; (531 పౌ॥ లా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పన్సు రిలా ఆఫీసువెం 63-0-0 64-0 0 వేరుశెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1-కి తెక్కు రకం స్థానుపేదు ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సులో సహా) రు. 165-0-0 పెంరాయనూనె 38 పౌనుగల దబ్బా 1-కి 20-0-9 కొబ్బరి కాయలు (పిలోసురకం) 1100-కి 130 0 0 150 0-0: రెండోరకం కొరదాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ రిలెపరి) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 195 0-0. చక్కెర: కాన్పురు 52-6-1 53-0-4.

స్కూల్ ఫైనల్ ఫలితాలు

సప్లిమెంటరీ లిస్టు అవసరం

(గుమ్మిడిదల సుబ్బారావు)

గత సాలున, ఈ దేశపు, ఆంధ్రా యూనివర్సిటీ జిల్లాలలో స్కూలు ఫైనలు ఫలితాలు ఆశ్చర్యముగ నున్నవని లోగడ 'ఆంధ్రపత్రిక'లో వ్రాసియున్నాను. ఇందువిషయమై ఆంధ్రవిద్యార్థులకు జరుగుచున్న అన్యాయము యీక్రింద చెక్కల వల్ల తెలియగలదు.

1944 లో ఆంధ్రా యూనివర్సిటీ ఫలితాలు 38% నెన్నపురి, అన్నామలై యూనివర్సిటీలలో 62%.

1945 లో ఆంధ్ర యూనివర్సిటీ ఫలితాలు 44% నెన్నపురి, అన్నామలై యూనివర్సిటీల ఫలితాలు 60%.

ఇందులో మొక్క విశేషముకూడ కలదు. అటేమనగా, ఆంధ్రజిల్లాలలో విశాఖపట్నము నెల్లూరువరకు ఆంధ్రా యూనివర్సిటీక్రింద యున్నవి. కడప, కర్నూలు, బళ్లారి, అనంతపురం, చిత్తూరు జిల్లాలు మదరాసు యూనివర్సిటీలో చేరినవి. ఈ రెండు జిల్లాల సీమ జిల్లాల ఫలితములను మనము పరీక్షించినచో ఒకేమి కూడికి రెండు వరకు నుల్లీర్ణులైనట్లు కనబడుచున్నది. ఒకే పరీక్షకు, ఒకే పరీక్షా పత్రములతో, కోస్తా జిల్లాలలో నూటికి 44 బ్యాసులు-రాయల సీమ జిల్లాలలో నూటికి 66 ము. ఈవ్యత్యాసమునకు కారణమేమి? కోస్తాజిల్లా బాలబాలికల తెలివితేటలు అంతరించుచున్నవా? ఉపాధ్యాయు లుదాసీనులగుచున్నారా? లేక యీ జిల్లాలు ఆంధ్రా యూనివర్సిటీలో జేరినందున పీరి విద్యార్థులకిది మొక్క ప్రాయశ్చిత్తమా? లేక మరి యేదైన కారణమున్నదా?

రెపు 12-14 జూలై తేదీలలో గుంటూరులో కూడనున్న ఆంధ్ర యూనివర్సిటీ సిండికేటువారు ముఖ్యముగ యీ విషయమై పరిశీలించవలసియున్నది. ఎన్ని విధముల జూచినను ఆంధ్రజిల్లాలనుండి మరి యొక ఫలితముల జాబితాయవసరము — న్యాయము. గత సాలువలనే యీ విషయమై యూనివర్సిటీ అధికారులు సర్దించవలసి యుండెను. కాని జరుగలేదు. ఈ యేడైనను యూనివర్సిటీ అప్రమత్తముగ మన విద్యార్థులకు జరిగిన అన్యాయమునుగురించి యీకయుంటిట్టి పొరపాటులు జరుగకుండుటకు తగు కట్టుదిట్టములు చేయునని ఆశించుచున్నాను. ఇట్టి అన్యాయమునకు ముఖ్య కారణము నెన్నరాజధాని కెండరును ఒకే ఎస్. ఎస్. ఎల్. సి బోర్డు యుండుట యనియు, యిచ్చాంధ్రుల వాటాను ప్రత్యేకించి విడుచుట అవసరమనియు, ఆంధ్ర మహాసభలు, ఇతరసంస్థలును అనేక సార్లు ప్రదర్శించియున్నవి. ఈ విషయము కూడ యూనివర్సిటీ అధికారులు యోచించవలసియున్నది. ఆ విషయ మెట్లున్నను, ఈ యేటికి జెంటనే యొక సప్లిమెంటరీ జాబితా ప్రచురించుట యవసరము. న్యాయము.

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం బూడిదరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం బూడిదరంగు (10 పౌ) 17-14-0. 60 నెం బూడిదరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20½ రంబోడియా (10 పౌ) 11-10-0 40 నెం. కామదేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 17-14-0. 60 నెం. కాటారి మొదలరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కాటారి (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 25-0-0. 100 నెం ఇతరరకాలు (5 పౌ) రూ 32-8-0

బెంగాల్ నాగపూర్ రైల్వే

ఇండియన్ రైల్వేల ఆక్టు 77, 140 సెక్షనులక్రింద క్లెయిము నోటీసుల సర్వీసు.

ప్రజలకు యిందుమూలమున తెలియపరచునదేమనగా, ఓవర్ చార్జీల వాపసు గురించిన క్లెయిముల నోటీసు దిగువ అడ్రెసుకు సంపగలసియున్నది.

సూపరింటెండెంటు, రేట్సు అండ్ రెవలప్‌మెంటు (రీఫండ్సు)

బి ఎన్. రైల్వే హౌస్, కిద్దర్‌పూర్.

ఈ విధముగా యివ్వబడిన నోటీసు, యిండియన్ రైల్వే ఆక్టు 77, 140 సెక్షనుల నిబంధనల ప్రకారము బి. ఎన్. రైల్వేవారికి నోటీసు యివ్వబడినట్లుగా పరిగణింపబడును.

W. R. Fitzgerald,
General Manager.

CATARACT

Try Degon's "EYE-CURE" (Regd.) a guaranteed specific for CATARACT and all other eye-troubles. No risk. Thousands cured without operation. Safe, sure, world-wide reputed and tested. Success guaranteed Particulars free, Price Re 3/- postage A. 12 KAMALA WORKS (A), Panchpota, BENGAL

DE-LAC SPRAY PAINTS.

డి-లాక్ స్ప్రే రంగులు తన్నుకు మోటార్లుకు బోర్డులకు ఉపయోగము.

మాన్యుఫాక్చరర్సు: సయింటిఫిక్ మాన్యుఫాక్చరింగుకో బొంబాయి

ఆంధ్ర జిల్లాలకు సోలు ఏజంటు: కొత్తపాను శ్రీమన్నారాయణమూర్తి, బూరు

జిల్లా ఏజంట్లు కావలెను.

ఈశ్వర్ గనోక్వెట్ అన్నిసెగలనుతడ్చుటముగలగేదును (అన్నిమందులవాసనలతో) ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి.

ప్రారంభించి రెండవ సంవత్సరములో గమనింపదగిన అభివృద్ధి

భారత్

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు లిమిటెడ్.

హెడ్ ఆఫీసు ఢిల్లీ.

చైర్మన్: సేఠ్ రాంకృష్ణ డాల్మియా

అనుమతి పొందిన మూలధనము	: రు 5,00,00,000
చందాచేసిన మూలధనము	: రు 2,01,00,000
చెల్లించిన మూలధనము	: రు 47,52,000

1944-వ సం॥ డిసెంబరు 31-న కోతగా అంతమయిన రెండవ సంవత్సరపు అభివృద్ధి

మొత్తము ఆస్తులు	రు 79,75,000 పైగా
మొత్తము నికరము ప్రీమియము (రీయిన్సూరెన్సు మినహాయించిన తరువాత)	... రు 5,74,420
మొత్తము కొరవులు	.. రు 3,83,638
నికరలాభము	రు 1,90,695

ఇండియా అంతటను బ్రాంచీలు యేజన్సీలు కలవు.

పి. పి. గుప్త,
శెక్రటరీ.

జె. డబ్ల్యు. డిపో వారి

గైనో టానిక్.

ఆహారంగాను ఔషధంగానూ గుణం జేసేది.

మనమూలికాప్రభావం పసి పిల్లల ప్రాణ పంజరం

దీని ఉపయోగమున పిల్లలకారోగ్యంతోబాటు తల్లిదండ్రులకు సుఖ నిద్రయుగల్గు.

ఏజెంట్సు వి. యస్. నారాయణస్వామి అండ్ కంపెనీ, ఏజెంట్సు, దక్షిణభారతానికి

కేశవరాం అండ్ కో. నెం. 6 తంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు.

భయమెందుకు

మందులేనేలేదన్న మహాకుష్ఠులకు, సర్వ మేహ. వెగ. సర్వవ్యాధులకు:—

"లెప్పర్ క్యూర్"

రూపుమాపి సంపూర్ణారోగ్యం సమకూర్చుచున్నది!!

లక్ష్మీ ఔషధాలయ (రిజిస్టర్డు) H O. వాత్తిరు R S

బ్రాంచి: 2/135, బ్రాడ్వే, పోస్టు బాక్సు నెం. 137, మద్రాసు

మీ భావి జీవితం యావత్తు ఇప్పుడు మీరు చేసే పనిపై ఆధారపడి వుంటుంది

చెల్డర్ తాపీపనివాడు వడ్రంగి కమ్మరి

మీ భావి జీవితాన్ని సౌభాగ్యవంతం చేసుకోడానికి ఇదే సమయము. ఈ క్రింది వృత్తులలో ఇప్పుడే టెక్నికల్‌గా తరిఫీదును ఉచితముగా పొందండి. శాంతి సమయంలో ఈ తరిఫీదును పొందడానికి వందలకొలది రూపాయలు ఖర్చుచెయ్యాలి. ఇండియా ప్రభుత్వపు టెక్నికల్ ట్రెయినింగు స్కీము మీవంటివారి కోసమే ఉద్దేశింపబడింది తరిఫీదు కాలములో మీకు తగినంత స్టయిపెండు ఇవ్వబడుతుంది ఇక, తరిఫీదు కాలము పూర్తి అయిన తరువాత ఇండియా రక్షణశాఖలో మంచి జీతంగల టెక్నికల్ ఉద్యోగం ఇవ్వబడుతుంది మీ నైపుణ్యం, అనుభవం లాంధ్రానంతరము సివిల్ పరిశ్రమలలో రప్పనినిగ మంచి ఉద్యోగాన్ని ఇప్పించగలవు.

నేడే చేరి మీ అవకాశాల్ని వృద్ధిచేసుకొండి

(ఎ) వడ్రంగి. కమ్మరి. లైన్‌మన్. మోల్డర్స్ ఇత్తడి రాగి పనివారు. చెల్డర్లు

(బి) తాపీ పనివారు. వల్క్ సైజర్లు.

చేరుటకు యోగ్యతలు

వయస్సు 17½ నుంచి 30 సంవత్సరములు.

పైన (ఎ)లో తెల్పబడిన పనులలో చేరుటకు తమ స్వభాషలో తగినంత విద్యవుండాలి అంటెలు మొదలైనవి చదువుట. వ్రాయుట తెలియాలి.

(బి) వృత్తులలో చేరుటకు విద్య అక్కరలేదు.

పూర్తి వివరములుగల ప్రాస్పెక్టస్‌కు ఈ క్రింది చిరునామాలకు ఇప్పుడే వ్రాయండి

ప్రొవిన్షియల్ పబ్లిసిటి అండ్ రిక్రూటింగు ఆఫీసరు,
టెక్నికల్ ట్రెయినింగు స్కీము,
C/o సేవనల్ సర్వీస్ లేబరు బ్రిగ్యేడర్,
సుందర్ మహల్, సెంట్రల్ P O, మద్రాసు.

AAA 1057

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.